W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

14-2-2026





04

## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

- గల్లంతైన కారు పార్టీ
- కొత్తగూడెం కార్పోరేషన్‌లో హంగ్
- ఉమ్మడి ఖమ్మంలో దుమ్మురేపిన కాంగ్రెస్
- మున్సిపాలిటీలన్నీ హస్తగతం
- కొత్తగూడెం కార్పోరేషన్‌లో హంగ్


08

# హస్తం 7/7 ప్రభంజనం

### చేతికి చిక్కిన మునిసిపాలిటీలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. మున్సిపాలిటీలన్నింటిలో స్పష్టమైన ఆధిక్యంతో సత్తాచాటింది. అశ్వారావుపేట, ఇల్లెందు, కల్లూరు, మధిర, సత్తుపల్లి, వైరా, ఎదులాపురం మున్సిపాలి టీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. అశ్వారావుపేటలో 22 వార్డులకుగానూ కాంగ్రెస్-17, బీఆర్ఎస్ -2, బీజేపీ ఒకటి, ఇతరులు రెండు వార్డుల్లో గెలిచారు.

**ఖమ్మం, మహా**

### మున్సిపాలిటీల్లో వార్డులతో వివరాలు

| | |
|---|---|
| ఏదులాపురం -32 వార్డులు | |
| కాంగ్రెస్ | 24 |
| బీఆర్ఎస్ | 2 |
| స్వతంత్రులు | 6 |
| కల్లూరు 20 వార్డులు | |
| కాంగ్రెస్ | 12 |
| బీఆర్ఎస్ | 6 |
| బీజేపీ | 1 |
| ఇతరులు | 1 |
| మధిర 22 వార్డులు | |
| కాంగ్రెస | 18 |
| బీఆర్ఎస్ | 1 |
| ఇతరులు | 3 |

| | |
|---|---|
| కాంగ్రెస్ | 17 |
| బీఆర్ఎస్ | 6 |
| వైరా 20 వార్డులు | |
| కాంగ్రెస్ | 12 |
| బీఆర్ఎస్ | 5 |
| స్వతంత్రులు | 3 |
| అశ్వరావుపేట 22 వార్డులు | |
| కాంగ్రెస్ | 17 |
| బీఆర్ఎస | 2 |
| బీజేపీ | 1 |
| స్వతంత్రులు | 2 |
| ఇల్లెందు 24 వార్డులు | |
| కాంగ్రెస్ | 19 |
| బీఆర్ఎస్ | 3 |
| ఇతరులు | 3 |

# సీపీఐకే మేయర్

## కూనంనేనికి సీఎం రేవంత్ ఫోన్

- హోరాహోరీ పోరులో సంచలన ఫలితం
- కూనంనేని చాణక్యానికి ఖంగుతిన్న కాంగ్రెస్ నేతలు
- పొత్తులకు విముఖత చూపి.. సాధించలేకపోయిన హస్తం నేతలు
- హడావుడి చేసి చతికిలపడ్డ బీఆర్ఎస్


09

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా

కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలుపడ్డాయి. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొత్తగూడెంపై తన పట్టును వ్యూహాత్మకంగా చాటారు. దూకుడుకు పోయిన కాంగ్రెస్ నేతలకు తనదైన ట్రీట్ మెంట్ ఇచ్చారు. ఈ ఫలితాలలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ సముజ్జీలుగా నిలిచాయి. కాంగ్రెస్ కు 22 సీటు రాగా సిపిఎం పొత్తుతో ఒక సీటు వచ్చింది. దీంతో కాంగ్రెస్ 23 సీట్లు వచ్చాయి. సిపిఐకు 22 సీట్లు దక్కించుకుంది. బీఆర్ఎస్ 8, సిపిఎం 1, బిజెపి 1, ఇండిపెండెంట్ ఆరుగురు గెలిచారు.

| | |
|---|---|
| కాంగ్రెస్ | 22 |
| సిపిఐ | 22 |
| బీఆర్ఎస్ | 8 |
| సిపిఎం | 1 |
| బిజెపి | 1 |
| ఇండిపెండెంట | 6 |


02

### మహాశివరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే పాయం

మణుగూరు మండలంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలు, కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న పూజాకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శుక్రవారం గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.


03

### పెద్ద పులా?చిరుత పులా?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం టి.కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని భీమవరం అడవి ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు లభించాయి.


05

### సిపిఐకి కేటీఆర్ ఆఫర్

కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు టెన్షన్ పుట్టిస్తున్నాయి. కాంగ్రెస్కు సిపిఎం ఒక సీటుతో కలిపి 23, సిపిఐకి 22 రావడంతో గందరగోళం ఏర్పడింది.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్షుడిగా శ్రీను



**మణుగూరు, మహా :** మణుగూరు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన సంఘ ఎన్నికల్లో అధ్యక్షుడిగా తనుగుల శ్రీనివాస్ విజయం సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో నూతన అధ్యక్షుడిని సంఘ నాయకులు, సభ్యులు ఘనంగా అభినందించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల ఐక్యత, సంఘ బలోపేతానికి కలిసి కట్టుగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలులో సంఘం చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గొడుగునూరు నాగార్జున రెడ్డి, సామాజిక సేవకులు కర్నే బాబురావు, వేములూరి లక్ష్మయ్య, గణేష్, పోనం రాము, కమటం పోల్ రెడ్డి, కటకూరి తిరుపతి, కర్ణాటక మారేష్, తమ్మిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొని తనుగకుల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి తనుగుల శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించి, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆకాంక్షిస్తూ సంఘానికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

## తుళ్లూరి బ్రహ్మయ్య జన్మదినం అన్నదానం



**మణుగూరు, మహా:** డిసిసిబి డైరెక్టర్, కాంగ్రెస్ నాయకుడు తుళ్లూరి బ్రహ్మయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మణుగూరులోని ముత్యాలమ్మ నగర్ బాలవెలుగు పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన అభిమానులు, పార్టీ నాయకులు ఆధ్వర్యంలో తొలుత జన్మదిన కేకును పాఠశాల చిన్నారులతో కట్ చేయించారు. చిన్నారులకు కేకు తినిపించి మిఠాయిలు పంచి భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాహిత దృక్పథం కలిగిన, నిస్వార్థ సేవాభావం గల నాయకుడు తుళ్లూరి బ్రహ్మయ్య అని కొనియాడారు. ప్రజల మధ్య ఉండి సేవచేసే నాయకుడిగా ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు పుచ్చకాయల శంకర్, ఆచంట సాయి, కేవీ రావు, ప్రశాంత్ కుమార్, శీలం రామకృష్ణ, సుర సుధాకర్, సురారాజు, అహ్మద్ వెంకటేష్ ప్రసాద్, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మహా: జుఅస



# మహాశివరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే పాయం

### ఆహ్వానించిన గ్రామ పెద్దలు..

**మణుగూరు, మహా :** మణుగూరు మండలంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలు, కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న పూజా కార్యక్రమాలకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శుక్రవారం గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన గ్రామ పెద్దలు, ఫిబ్రవరి 14 నుంచి 16 వరకు నిర్వహించనున్న ఉత్సవాల వివరాలను తెలియజేశారు. ముఖ్యంగా ఫిబ్రవరి 15న జరిగే మహాశివరాత్రి మహోత్సవం, స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాలు, ఉత్సవాల నిర్వహణపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి కృపతో మహోత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, హరికృష్ణ, తోటకూరి గోపయ్య, పొట్ల ప్రకాష్, కందిమల్ల నర్సింహారావు, చైతన్య నాయుడు, అజిత్ తదితర గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## అటవీ అక్రమాలపై చర్యలు చేపట్టాలి



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు అటవీ డివిజన్ పరిధిలో ఇసుక ర్యాంపుల కోసం అనధికార రహదారి నిర్మాణం చేసి పచ్చని అడవిని ధ్వంసం చేశారని ఆరోపిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్ చేసింది. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రాంతంలో ఇసుక బినామీలతో కుమ్మక్కై అటవీశాఖ అధికారులు భారీ చెట్లు నరికి రహదారి నిర్మించారని మండలి ఆరోపించింది. చిన్నరాయగూడెం, కోడి ముత్తయ్య గుంపు ప్రాంతాల్లో దాదాపు ఐదు కిలోమీటర్ల పొడవు, ముప్పై అడుగుల వెడల్పుతో రిజర్వు అటవీ భూమిని చట్టవిరుద్ధంగా తొలగించారని వివరించింది. వందలాది టేకు సహా స్థానిక విలువైన చెట్లు నరికివేశారని పేర్కొంది. పాత రహదారి పేరిట కోర్టు, చట్టాలను పక్కదారి పట్టిస్తూ అక్రమాలకు మార్గం సుగమం చేశారని మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు అటవీ అధికారులను కలిసినా స్పందన లేకపోవడంతో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్యను పసరాలో కలిసి వినతిపత్రం అందజేశారు. అక్రమ రహదారి నిర్మాణం ద్వారా ఇసుక లారీల రవాణా పెరిగి తీవ్రమైన పర్యావరణ విధ్వంసం, ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. నరికిన వేలాది చెట్ల వివరాలను గౌరవ న్యాయస్థానానికి తెలియజేయకుండా దాచిపెట్టారని ఆరోపించారు. అడవిని అడ్డగోలుగా నాశనం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో న్యాయపోరాటానికి దిగనున్నట్లు ప్రకటించారు. మండలి ఫిర్యాదును స్వీకరించిన తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు ఎండీ షబానా, కోరి శ్యామల, డేరంగుల సుజాత, రెడ్డీబోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఎస్ స్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ స్కూల్ లో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు ఉపసర్పంచ్ గుండే వెంకన్న.. విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ చూపుతున్న బూర్గంపాడు సర్పంచ్ ఉప సర్పంచ్ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ మంచి విద్యాబోధన అందించాలని అలాగే మెరుగైన భోజనం అందాలి అంతేకాకుండా ప్రభుత్వ ఆహార జాబితా ప్రకారం భోజనం ప్రతి రోజు జాబితాలో ఉన్న విధంగా అందించాలని సూచించారు అనంతరం మంచినీటి సదుపాయం సక్రమంగా ఉండాలని ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులను శుభ్రపరచుకోని విద్యార్థులకు మంచినీటిని అందించాలని సర్పంచ్ మందా నాగరాజు సూచించారు ఈ కార్యక్రమంలో బూర్గంపాడు సర్పంచ్ మంద నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్న ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం జి శేషగిరి మరియూ గ్రామపంచాయతీ సిబ్బంది అనిల్ దిలీప్ పాల్గొన్నారు



# పెద్ద పులా? చిరుత పులా?

## భీమవరం అడవి ప్రాంతంలో పులి అడుగుజాడలు గుర్తింపు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారుల సూచన
- పులి కనిపిస్తే సమాచారం ఇవ్వండి
- పులికి ఎలాంటి హాని తల పెట్టవద్దు
- ఏడుల్ల బయ్యారం ఫారెస్ట్ అధికారులు

**పినపాక,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం టి.కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని భీమవరం అడవి ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్టు ఆనవాళ్లు లభించాయి. గ్రామానికి సమీపంలోని కణితి ప్రసాద్ పొలం వద్ద పులి అడుగుజాడలను అటవీ అధికారులు గుర్తించారు. అడవికి ఆనుకుని ఉన్న వ్యవసాయ భూముల వద్ద ఈ అడుగుజాడలు కనిపించడంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పులి కదలికలపై నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు రాత్రి వేళల్లో అడవి ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, పశువులను సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపడతామని అటవీ అధికారులు పేర్కొన్నారు. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఆనవాళ్లు గమనించినా వెంటనే అటవీశాఖకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.









## రక్తహీనత అవగాహన కార్యక్రమం

**బూర్గంపహాడ్ మహా:** బుర్గంపాడు మండలం, ఎం.పి. బంజారా ప్రభుత్వ జెడ్పీ హై స్కూల్‌లో ఐటీసీ సారపాక ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తహీనత (అనీమియా) అవగాహన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. తుకారం రాథోడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు గర్భిణీ స్త్రీలకు అనీమియా స్క్రీనింగ్ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ అనీమియా లక్షణాలు, కారణాలు, నివారణ చర్యల గురించి వివరించారు. మంచి ఆరోగ్యం కోసం సమతుల్య ఆహారం, రోగనిరోధక శక్తి పెంపు, ఆకుకూరలు, తాజా కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ వినియోగం అవసరమని తెలిపారు. నూలి పురుగుల నివారణ మాత్రల వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రత, సరైన విధానంలో చేతులు కడుక్కోవడం మంచి అలవాట్లు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. అదేవిధంగా స్పర్శ కుష్ఠ వ్యాధి అవగాహన కార్యక్రమం ముగింపు వేడుకను కూడా నిర్వహించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డా. సాహితి (మెడికల్ ఆఫీసర్ ఎం.పి. బంజారా), డీపీఎంఓ మోహన్, రవి (ఎంపీహెయో), గీతా పల్లవి, రాజేష్ కుమార్ (ఐటీసీ సీస్పార్ సభ్యులు) మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బుడుగులలో ఆరోగ్య శిబిరం..



**మణుగూరు, మహా :** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వలస ఆదివాసి గిరిజన గ్రామాలైన బుడుగుల, ఖమ్మం తోగు, బుగ్గ గ్రామాల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గృహ సందర్శనల ద్వారా పలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సర్వే చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. శిబిరంలో భాగంగా రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. స్పర్శ్ కుష్ఠ వ్యాధి అవగాహన కార్యక్రమం చివరి రోజు సందర్భంగా ప్రజలకు వ్యాధి నిరోధంపై చైతన్యం కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వ్యాధి నిరోధక టీకాలు కూడా అందించారు. అవసరమైన వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నిశాంత్ రావు, డాక్టర్ సునీల్, సిబ్బంది వీరస్వామి, పరంగిణి, ప్రజారోగ్య నర్సు సత్తెమ్మ, సూపర్ వైజర్ అనసూర్య, రాంప్రసాద్, కృష్ణ, సత్యనారాయణ, శ్రీకాంత్, సుజాత, ప్రియ భారతి, కౌసల్య పాల్గొన్నారు.

## తెలుగు ఫోరం లో జిల్లా ప్రధమ స్థానం సాధించిన మహేష్

**నేలకొండపల్లి, మహా:** తెలుగు ఫోరం ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఖమ్మం లో నిర్వహించిన ప్రతిభాపాటవ పరీక్షలో నేలకొండపల్లి విద్యార్థి జిల్లా ప్రధమ స్థానం సాధించారు. శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి తెలుగు టాలెంట టెస్ట్ లో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన పదో తరగతి విద్యార్థి మహేష్ ప్రతిభ కనపరిచారు. మొదటి బహుమతి తో పాటు, రూ.5 వేల నగదు ను అందుకున్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపగాని రమేష్, తెలుగు టీచర్ ఆర్. మునీశ్రీ తదితరులు విద్యార్థిని అభినందించారు. ఘనంగా సన్మానించారు.




## గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ పాలు పంచుకోవాలి

**నేలకొండపల్లి, మహా:** గ్రామాభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ పాలుపంచుకోవాలని హైద్రాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ తేజావత్ రామదాసు సూచించారు. మండలం లోని మంగాపురంతండా పంచాయతీ సర్పంచ్ ధీరావత్ అశోకా రాణి ,పాలకవర్గం ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మంగాపురంతండా వాసి గా అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు. పుట్టిన గ్రామం ను అభివృద్ధి చేసుకోవటం కోసం ఎక్కడ ఉన్న వారంతా ఓకే తాటి పైకి రావాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన అవకాశం ను వినియోగించి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి 'చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య సోసైటీ ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ, మాజీ ఎంపీటీసీ తేజావత్ అరుణ, కోటేశ్వరరావు, రమణ, మోహన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఫలితాలలో హోరాహోరీ

**మున్సిపల్ ఫలితాలలో హోరాహోరీ**

కాంగ్రెస్కు 22
సిపిఐకి 22
బీఆర్ఎస్ 8
సిపిఎం 1
బిజెపి 1
ఇండిపెండెంట్ 6



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలుపడ్డాయి. ఈ ఫలితాలలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ చెరిసగం సీట్లు గెల్చుకుంది. కాంగ్రెస్కు 22 సీటు రాగా సిపిఎం పొత్తుతో ఒక సీటు వచ్చింది. దీంతో కాంగ్రెస్కు 23 సీట్లు వచ్చాయి. సిపిఐకు 22 సీట్లు దక్కించుకుంది. బీఆర్ఎస్ 8, సిపిఎం 1, బిజెపి 1, ఇండిపెండెంట్ ఆరుగురు గెలిచారు. కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు 22 గెలవడం జరిగింది. కాంగ్రెస్ సైతం అదే సంఖ్యలో సీట్లు దక్కించుకుంది. కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ను కల్పి కార్పొరేషన్ ఏర్పాటు చేయగా 60 డివిజన్లుగా విభజించారు. సిపిఐ కాంగ్రెస్ పొత్తు ఉంటుందని మొదట్లో ప్రచారం జరిగింది. ఎన్నికల సమయం దగ్గర పడడంతో ఈ రెండు పార్టీలకు పొత్తు పొడవలేదు. దీంతో కాంగ్రెస్ సిపిఐ సింగిల్గానే ఎన్నికల్లో పోటీ చేసింది. సిపిఐ పార్టీ అభ్యర్థుల తరపున సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు ప్రచార నిర్వహించారు. వీరి ప్రచారం మూలంగా సిపిఐ 22 స్థానాలు గెలుచుకోవడం పట్ల పార్టీల్లో అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ నుండి 22 మంది అభ్యర్థులు గెలిచారు. వీరి విజయ కోసం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తీవ్రస్థాయిలో కృషి చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఐ పార్టీల అభ్యర్థులు చెరి సమానంగా సీట్లు గెలవడంతో మేయర్ పీఠంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్కు దక్కుతుందా..? సిపిఐ కి దక్కుతుందా..? అనే దానిపై చర్చ మొదలైంది. ఇదిలా ఉండగా ఇల్లందు అశ్వరావుపేటలో కాంగ్రెస్ హవా కొనసాగింది. ఈ రెండు ఏరియాలో కాంగ్రెస్ చైర్మన్ పీఠాలను దక్కించుకున్నది.



## విద్యార్థులు లక్ష్యంను చేరుకునేందుకు ఏకాగ్రత అవసరం ఏయంవో ప్రభాకర్రెడ్డి



**నేలకొండపల్లి, మహా:** విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం ను చేరుకునేందుకు ఏకాగ్రత చాలా అవసరమని విద్యాశాఖ ఏయంవో ప్రభాకర్రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పీఎంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యాశాఖ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం మోటివేషన్ మరియు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... గ్రామీణ విద్యార్థుల కోసం పీఎంఆర్ ట్రస్టు చేస్తున్న విద్యా సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. విద్యార్థులు వాటిని వినియోగించుకుని ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు. , క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. పోటీ ప్రపంచంలో ముందుంజ లో నిలిపేందుకు ప్రేరణాత్మక సందేశం 'అన్నారు. విద్యారంగం అభివృద్ధి కి ట్రస్టు చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయం అన్నారు. దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించేందుకు ట్రస్టు పూర్తి స్థాయి లో సహకరిస్తుందని అధ్యక్షుడు రవి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ట్రస్టు నిర్వహాకులు ప్రగతి, ప్రసాద్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసిన తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా



**పినపాక,మహా:** తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా (టి ఈ ఎల్ ఎస్ ఏ) వారి ఆర్థిక సహకారంతో జడ్పీహెచ్ఎస్ పినపాక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేయూతనందించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా సభ్యులైన మల్లికార్జున కేశవరాజు ప్రోత్సాహంతో తన బాల్య మిత్రులు అయినటువంటి కె వి రమణమూర్తి ద్వారా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు.దాతలు అందించిన ఈ సహకారాన్ని స్వీకరించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, పినపాక సర్పంచ్ అలివేలు, ఏఐపిసి చైర్ పర్సన్ కౌసల్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం,మహా:** జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రమశిక్షణ అవసరం

**మహా దుమ్ముగూడెం:** భవిష్యత్తులో రాణించాలంటే చదువుతోపాటు క్రమశిక్షణతో ఎంతో ముఖ్యమని రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ హరీష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామచంద్రన్ పేట ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి వీడ్కోలు రోజు పాఠశాల హెచ్ఎం రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ హరీష్ మాట్లాడుతూ..విద్యార్థులు లక్ష్య సాధన దిశగా నిరంతరం కృషి చేస్తూ, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే తప్పకుండా విజయం సాధించగలరని సూచించారు. రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మన పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం రాధాకృష్ణ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సమయం వృధా చేయకుండా విద్యార్థులకు క్రమశిక్షణతో సబ్జెక్టు వారీగా పరీక్షలకు సిద్ధమవ్వాలని సబ్జెక్టులో ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత సబ్జెక్టు టీచర్ ని అడిగి తెలుసుకోవాలని అన్నారు. వీడ్కోలు డే సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు గోపాలకృష్ణ ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మాస్టర్ సైదులు పద్మ కృష్ణకుమారి శాంతి అనూష జమున జయ పి డి పార్వతి జయమ్మ డిప్యూటీ వార్డెన్ సంధ్య క్రాఫ్ట్ టీచర్ సరస్వతి భీమరాజు సిఆర్పి వరలక్ష్మి భాస్కర్ పార్వతి ఏఎన్ఎం విద్యార్థినిలు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
14-2-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘన విజయం





**అశ్వారావుపేట, ఫిబ్రవరి 13, మహా :** అశ్వారావుపేట మున్సిపాలిటీలో నిర్వహించిన 2వ సాధారణ ఎన్నికల ఫలితాలు అధికారికంగా వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యతతో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకొని ఘన విజయం సాధించింది. మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 17 వార్డుల్లో విజయం సాధించి మున్సిపాలిటీలో తన ఆధిపత్యాన్ని చాటింది. ఎన్నికల ఫలితాల ప్రకారం, 1వ వార్డులో దేరంగుల ప్రసాద్ 267 ఓట్ల మెజారిటీతో, 2వ వార్డులో దగ్గుమల్లి మౌనిక 341 ఓట్ల మెజారిటీతో, 3వ వార్డులో చిన్నంశెట్టి శ్రీను 313 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 4వ వార్డులో కట్టా సింధుజ 192 ఓట్లు, 5వ వార్డులో కొట్టె నాగ సునీత 34 ఓట్లు, 6వ వార్డులో జూపల్లి సశికళ 150 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. అత్యధిక మెజారిటీ నమోదైన వార్డుగా 9వ వార్డు నిలిచింది. ఈ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కారం కనకదుర్గ 373 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. అలాగే 10వ వార్డులో మిండా హరిబాబు 267 ఓట్లు, 11వ వార్డులో నార్లపాటి మహేష్ బాబు 206 ఓట్లు, 12వ వార్డులో అట్టం రమ్య 165 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 13వ వార్డులో జూపల్లి రమేష్ బాబు 313 ఓట్ల మెజారిటీతో విజయం సాధించగా, 15వ వార్డులో మోర్లా రాజేశ్వరి 64 ఓట్లు, 16వ వార్డులో దండాబత్తుల ఆదిలక్ష్మీ 175 ఓట్లు, 18వ వార్డులో తిరుమలశెట్టి వెంకన్న బాబు 123 ఓట్లు, 20వ వార్డులో అంక్రవెల్లి నూర్జహాన్ 93 ఓట్లు, 22వ వార్డులో నార్లపాటి దివాకర్ 59 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. ఇతర పార్టీల విషయానికి వస్తే, బిఆర్ఎస్ పార్టీ తరఫున 7వ వార్డులో కొల్లి రవికిరణ్ 18 ఓట్ల స్వల్ప మెజారిటీతో, 14వ వార్డులో భూక్యా ఉదయ్ జ్యోతి 88 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. భారతీయ జనతా పార్టీ తరఫున 17వ వార్డులో గుంట గీతా శ్రీ 45 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థులుగా 19వ వార్డులో జీనుగు రవీంద్ర కుమార్ 15 ఓట్ల మెజారిటీతో, 21వ వార్డులో నార్లపాటి మౌనిక 42 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నికల ప్రక్రియను రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది సమర్థవంతంగా పర్యవేక్షించారు. ఫలితాలు వెలువడిన అనంతరం అశ్వారావుపేటలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల పోలింగ్ నుంచి ఫలితాల ప్రకటనా వరకు అశ్వారావుపేటలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు, ఫలితాల అనంతరం కూడా శాంతిభద్రతలు అదుపులో ఉండేలా పోలీసులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు.

## సిపిఐకి కేటీఆర్ బంపర్ ఆఫర్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు టెన్షన్ పుట్టిస్తున్నాయి. కాంగ్రెస్కు సిపిఎం ఒక సీటుతో కలిపి 23, సిపిఐకి 22 రావడంతో గందరగోళం ఏర్పడింది. మేయర్ పీఠం అలంకరించాలంటే బీఆర్ఎస్ సీట్లు కీలకంగా మారాయి. కొత్తగూడెం కార్పొరేషన్ ఫలితాలను గమనించిన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించి సిపిఐకి మద్దతు ఇస్తామని బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఈ ప్రకటనతో స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేటీఆర్ ప్రకటనతో మేయర్ పదవి కోసం జరుగుతున్న రాజకీయ సమీకరణాలు మరింత ఉత్కంఠగా మారాయి. సీపీఐ ఈ ఆఫర్‌ను ఎలా స్వీకరిస్తుందన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీ తదుపరి వ్యూహం ఏమిటన్నదానిపై కూడా ఆసక్తి నెలకొంది. కొత్తగూడెం రాజకీయాల్లో ఈ పరిణామం ఏ దిశగా మలుపుతీసుకుంటుందో చూడాల్సిందే. ఒకవేళ ఆఫర్ సక్సెస్ అయితే సిపిఐకే మేయర్ పీఠం దక్కుతుందని జిల్లా కేంద్రంలో పలువురు చర్చించుకుంటున్నారు.

## దోమలు నివారణకు ఫాగింగ్ స్ప్రే..



**తల్లాడ, మహా :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామపంచాయతీలో దోమలు నివారణకు శుక్రవారం రాత్రి పాగింగ్ స్ప్రే చేశారు. తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, అన్నారుగూడెం ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కెవి), సెక్రెటరీ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో దగ్గరుండి దోమల నివారణ మందును గ్రామంలోని అన్ని వీధుల్లో పిచికారి చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు వల్ల వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున ముందస్తుగా పిచికారి చేస్తున్నట్లు వెల్లడించారు. దోమలు అధికంగా నిల్వ ఉండకుండా మురికి గుంటలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయానికి బ్రేక్..? దూకుడు ప్రదర్శించిన సిపిఐ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీ కార్పొరేషన్ తోపాటు ఇల్లందు అశ్వరావుపేట లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం వెలువడిన ఫలితాలలో ఇల్లందు అశ్వరావుపేటలో కాంగ్రెస్ హవా కొనసాగింది. ఈ రెండు నియోజకవర్గాలలో మున్సిపల్ ఎన్నికల్లో విజయాలను సాధించుకుంటూ వెళ్లిన అధికార కాంగ్రెస్ పార్టీకి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో సిపిఐ రూపంలో బ్రేక్ పడింది. చెరి 22 స్థానాలను కాంగ్రెస్ సిపిఐ గెలుచుకోగా వీటి తర్వాత స్థానాలలో బీఆర్ఎస్, ఇండిపెండెంట్ లు నిలిచారు. బీఆర్ఎస్ మద్దతును సిపిఐ ఆశిస్తుండగా ఇండిపెండెంట్ లపై కాంగ్రెస్ పార్టీ తన దృష్టిని సారించింది. ఈ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో బి ఆర్ ఎస్ కు 8, ఇండిపెండెంట్ లకు 6 , బిజెపి, సిపిఎంకు చెరొకటి డివిజన్ లో విజయం సాధించడం జరిగింది. కాగా బి ఆర్ ఎస్, సిపిఐకు తన మద్దతును ప్రకటిస్తే సిపిఐకు 30 మంది మద్దతు లభిస్తుంది. మొత్తం 60 డివిజన్ లో ఈ సంఖ్య సగం కాగా కాంగ్రెస్ పార్టీకు 6 ఇండిపెండెంట్ లతోపాటు బిజెపి, సిపిఎం తమ తల ఒక్క డివిజన్ల నుండి మద్దతు ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా 30 మంది మద్దతు పలికినట్లు ఉంటుంది. ఈ విధంగా వారి వారి బలాల సంఖ్య కూడా సమానంగా వస్తుండటంతో పరిశీలకులు మరిన్ని లెక్కలు తీసివేతలు తలపెడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ మార్క్ రాజకీయాలు తెలిసిన తల పండిన పండితులు పేర్కొంటున్నారు. చూద్దాం త్వరలో కొత్తగూడెం మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ పై ఏ పార్టీ జెండా ఎగరనుందో. కొద్ది రోజులలోనే తెరపడనుంది.

## ఊరూరా కాంగ్రెస్ సంబురాలు

**నేలకొండపల్లి, మహా:** మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు పట్ల శుక్రవారం ఊరూరా సంబురాలు నిర్వహించారు. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కోడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, పసుపులేటి శ్రీలత, కడియాల నరేష్ తదితరుల ఆధ్వర్యంలో సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బాణాసంచాలు కాల్చి..స్వీట్లు పంపిణీ చేశారు. మంగాపురంతండా లో జరిగిన సంబురాలలో సర్పంచ్ ఆశోక్రాణి, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డి.బాలాజీ లు పాల్గొన్నారు. కోనాయిగూడెం సంబురాలలో నాయకులు పెంటమళ్ల పుల్లమ్మ. పాకనాటి కన్నారెడ్డి. తిగుళ్ల భవాని, మేకల ఆర్జున్, చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, చెరుకుపల్లి రాజేష్, వుల్లోజి ప్రభుదాసు, మందడి నాగశ్రీను పాల్గొన్నారు.



## రైతుల క్షేత్ర ప్రదర్శన

**తల్లాడ, మహా:** కంపెనీ డిస్టిబూటర్స్ పుల్లారావు, కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా హాజరైన అన్నదాతలు. తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో స్టార్ వాల్యూస్ అగ్రి జెనెటెక్స్ వారి సంచలన హైబ్రిడ్ మిరప సన్న రకమైన శ్రీశైలం, రేఖ 22 విత్తనాలు సాగుచేసిన మిరప పంటపై రైతులకు శుక్రవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపురం గ్రామానికి చెందిన కంపెనీ డిస్టిబూటర్స్ జి. పుల్లారావు, జీడిమళ్ళ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. మల్లారంకు చెందిన కటికి కోటేశ్వరావు అనే రైతు ఈ మిర్చి విత్తనాలు సాగు చేసి ఎకరాకు సుమారు 30 క్వింటాల వరకు దిగుబడి వచ్చే విధంగా పంట వచ్చిందని రైతులకు వివరించారు. మొక్క ఏపుగా పెరిగి ఆకుపచ్చ రంగు ఆకులు, నిగనిగలాడే కాయలు, ఆకర్షణీయమైన ఎరుపు రంగులో ఉంటాయని, తాలు తక్కువ, రంగు ఎక్కువ, గింజలు నిండుగా ఉండి అధిక తూకము కలిగి ఉంటాయని తెలిపారు. ఆకుముడత తక్కువగా ఉండి తెగుళ్లను తట్టుకునే ఈ రకాన్ని రైతులు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని వారు సూచించారు. అనంతరం విత్తనాన్ని సాగుచేసిన రైతు కోటేశ్వరావును కంపెనీ ప్రతినిధులు బహుమతి అందించి, శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు మారేష్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు రేపు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

**మహా దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలంలో నేడు రేపు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్ ఉందని మండల ప్రజలు గమనించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాన్ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చిన్న బండిరేవు సుంకర కాలనీ దగ్గర ఉన్నటువంటి మిషన్ భగీరథ డిఐ450 లైన్ లీక్ అవ్వటం వలన మరమ్మతులు చేయడం జరుగుతుందని దీని మూలంగా శని,ఆదివారం రెండు రోజులు భగీరథ నీళ్లు రావని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులకు నీటికి సంబంధించి ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చూసుకోవాలని ఏఈ సూచించారు.

## పాత పాల్వంచలో మరోసారి సత్తా చాటిన కొత్వాల విమలాదేవి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో పాత పాల్వంచలో కొత్వాల తన సత్తా నిరూపించారు. ఈ నెల 11 తేదీన జరిగిన ఎన్నికల్లో పాల్వంచ 46వ డివిజన్ నుంచి కొత్వాల సతీమణి విమలా దేవి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేశారు. శుక్రవారం జరిగిన కౌంటింగ్ లో ఆమె తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థిని మహ్మద్ జిలానీ బేగంపై 442 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థిని విమలాదేవికి 1005 ఓట్లు రాగా సిపిఐ అభ్యర్థి మొహ్మద్ జిలానీ బేగంకి 563 ఓట్లు, గులాబి అభ్యర్థిని పరిటాల శ్రీలతకి 367 ఓట్లు వచ్చి మూడవ స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో కొత్వాల మేన మామ, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారులు వనమా రాఘవేంద్రరావు, వనమా రామక్రిష్ణ కుటుంబసభ్యులు కొత్వాలకు వ్యతిరేకంగా గులాబి అభ్యర్థికి మద్దతుగా విశేషంగా ప్రచారం గావించినప్పటికీ కొత్వాలకే గెలిపు వరించింది. 46వ డివిజన్ నుండి విజయం సాధించిన కొత్వాల విమలాదేవి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనుబోస్ కళాశాల కౌంటింగ్ కేంద్రం నుండి పాత పాల్వంచలోని వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మిత్రులు, కొత్వాల అభిమానులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల గృహప్రవేశం

**కారేపల్లి, మహా:** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి నిర్మాణం పూర్తి కావటంతో కారేపల్లి మండల పప్పుల శ్రీను--జ్యోతి దంపతులు శుక్రవారం గృహప్రవేశం చేశారు. సొంత ఇల్లు లేక తాము ఎన్నో ఇబ్బందులు పడ్డా మని తమకు ఇల్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనేది వారి జీవితకాల కోరిక మాత్రమే కాదని ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇళ్లు మంజూరు చేస్తోందని తెలిపారు. ఇల్లు నిర్మాణ దశలో లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నేరుగా జమ అవుతుండటం ఆనందదాయకమన్నారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ వీరభద్రం, మధ్యాహ్నపు సుధాకర్, కందుల ప్రసాద్ పాల్గొన్నారు.



## అశ్వారావుపేట రాజకీయాల్లో కొత్త అధ్యాయం తెరిచిన గీతశ్రీ

- 17వ వార్డులో గుంట గీతశ్రీ ఘన విజయం
- పొత్తుల్లేకుండానే బిజెపికి అశ్వారావుపేటలో తొలి బోణీ
- గుంట గీతశ్రీ గెలుపుతో అశ్వారావుపేటలో బిజెపి ఖాతా ఓపెన్



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 13, మహా :** అశ్వారావుపేట మున్సిపాలిటీలోని 17వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుంట గీతశ్రీ 45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఎలాంటి రాజకీయ పొత్తులు లేకుండానే సాధించిన ఈ గెలుపు అశ్వారావుపేట నియోజకవర్గంలో బిజెపికి తొలి విజయంగా నమోదైంది. పార్టీ శ్రేణుల కష్టానికి ఫలితంగా వచ్చిన ఈ విజయం స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. ఫలితాలు వెలువడిన వెంటనే బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో గెలుపు సంబరాల్లో మునిగిపోయారు. నినాదాలతో అశ్వారావుపేట ప్రాంతం మార్మోగగా, పార్టీ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. పొత్తులపై ఆధారపడకుండా ప్రజల నమ్మకంతో సాధించిన ఈ గెలుపు, రానున్న రోజుల్లో అశ్వారావుపేటలో భారతీయ జనతా పార్టీ రాజకీయ బలానికి బలమైన పునాది వేస్తుందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ విజయం భవిష్యత్తులో మరింత విస్తృత విజయాలకు దారి చూపుతుందన్న ఆశాభావాన్ని పార్టీ శ్రేణుల్లో పెంచింది. గెలుపు అధికారికంగా ప్రకటించిన అనంతరం గుంట గీతశ్రీ తనను గెలిపించిన 17వ వార్డులో



ప్రతి గడపను తిరిగి, తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే వార్డులో ఉన్న మౌలిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశలు, నమ్మకాలకు తగ్గట్టుగా సేవ చేస్తానని ఈ సందర్భంగా గుంట గీతశ్రీ స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల గృహప్రవేశం



**కారేపల్లి, మహా:** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి నిర్మాణం పూర్తి కావటంతో కారేపల్లి మండల పప్పుల శ్రీను--జ్యోతి దంపతులు శుక్రవారం గృహప్రవేశం చేశారు. సొంత ఇల్లు లేక తాము ఎన్నో ఇబ్బందులు పడ్డా మని తమకు ఇల్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనేది వారి జీవితకాల కోరిక మాత్రమే కాదని ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇళ్లు మంజూరు చేస్తోందని తెలిపారు. ఇల్లు నిర్మాణ దశలో లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నేరుగా జమ అవుతుండటం ఆనందదాయకమన్నారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ వీరభద్రం, మధ్యాహ్నపు సుధాకర్, కందుల ప్రసాద్ పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో కాంగ్రెస్ ప్రభంజనం

- మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ అభ్యర్థులు
- 22 వార్డులకు గాను 17 వార్డులు హస్తం కైవసం
- చైర్మన్ పీఠం జూపల్లి శశికళమ్మకే

**కొత్తగూడెం ప్రతినిధి మహా :** అశ్వరావుపేట నియోజకవర్గంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించింది. శుక్రవారం వెలువడిన ఎన్నికల ఫలితాలు సందర్భంగా పలువురు కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించారు. 22 వార్డులకు గాను 17 వార్డులు హస్తం కైవసం చేసుకుంది. ఎన్నికల్లో భార్య భర్తలైన జూపల్లి శశికళమ్మ జూపల్లి రమేష్ బాబు సభ్యులుగా భారీ మెజార్టీ సాధించారు. అయితే మున్సిపల్ చైర్మన్ పీఠం జూపల్లి శశికళమ్మకే అంటూ కాంగ్రెస్ నాయకులు భీమా వ్యక్తం చేస్తున్నారు. భార్యాభర్తల విజయాన్ని కోరుతూ స్వయంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అశ్వరావుపేటలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి వారిద్దరి విజయానికి కారకులయ్యారంటూ పలువురు పేర్కొనడం విశేషం. అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి భారీ మెజారిటీతో భార్య భర్తలు శశికళమ్మ జూపల్లి రమేష్ బాబులు విజయం సాధించారు. వీరిద్దరి విజయానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జై కాంగ్రెస్.. జై రేవంత్ రెడ్డి.. జై పొంగులేటి.. అంటూ కార్యకర్తలు హోరెత్తించారు. చైర్మన్ పీఠం శశికళమ్మకే అంటూ కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్ యువనాయకులు, సీనియర్ నాయకులు బండి చెన్నారెడ్డి, తాడేపల్లి రవి, ఆకుల శ్రీను, శ్రీను కాంగ్రెస్ కౌన్సిలర్లు మహిళలు కార్యకర్తలు జూపల్లి సైన్యం పాల్గొన్నారు.



# ఊరూరా కాంగ్రెస్ సంబురాలు



**నేలకొండపల్లి, మహా:** మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు పట్ల శుక్రవారం ఊరూరా సంబురాలు నిర్వహించారు. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కోడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, పసుపులేటి శ్రీలత, కడియాల నరేష్ తదితరుల ఆధ్వర్యంలో సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బాణా సంచాలు కాల్చి..స్వీట్లు పంపిణీ చేశారు. మంగాపురంతండా లో జరిగిన సంబురాలలో సర్పంచ్ ఆశోక్రాణి, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డి.బాలాజీలు పాల్గొన్నారు. కోనాయిగూడెం సంబురాలలో నాయకులు పెంటమళ్ల పుల్లమ్మ. పాకనాటి కన్నారెడ్డి. తిగుళ్ల భవాని, మేకల ఆర్జున్, చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, చెరుకుపల్లి రాజేష్, వుల్లోజి ప్రభుదాసు, మందడి నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు.







# పురపాలక ఎన్నికలలో కాంగ్రెస్ విజయకేతనం

## సత్తుపల్లి మున్సిపల్ పోరులో 23 వార్డులలో 17 వార్డులు కాంగ్రెస్,6 వార్డులు బి.ఆర్.ఎస్ కైవసం

## గెలుపొందిన అభ్యర్థులకు ఎమ్మెల్యే రాగమయి శుభాకాంక్షలు

**సత్తుపల్లి, మహా:** నియోజకవర్గంలో ఉత్కంఠంగా సాగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను పటిష్టమైన భద్రత నడుమ శుక్రవారం రెండు దశలుగా లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. లెక్కింపులో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బి.ఆర్.ఎస్ ప్రత్యర్థులపై అధిక స్థానాలలో గెలుపొంది మున్సిపాలిటీ చైర్మన్ పదవి కైవసం చేసుకుంది. ఈ పోటీలో 23 వార్డులకు గాను 17 వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా ప్రత్యర్థి బి.ఆర్.ఎస్ పార్టీ 6 వార్డులలో గెలుపొందింది. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ శుభాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో పార్టీల వారీగా విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. మట్టా ప్రసాద్( 1,వార్డు కాంగ్రెస్), వీరపనేని రాధిక (2వ వార్డు బీఆర్ఎస్), బొంతు సుమలత (3వ వార్డు, కాంగ్రెస్ ), ఎస్ కే మౌలాలి ( 4వ వార్డు, కాంగ్రెస్ ), షేక్ హకీమ్(5వ వార్డు, కాంగ్రెస్), తోట సుజలరాణి (6వ వార్డు, కాంగ్రెస్), మహమ్మద్ నసీమా బేగం(7వ వార్డు, కాంగ్రెస్), బండారు శరత్ చంద్ర (8వ వార్డు కాంగ్రెస్ ), జగనాదం శ్రీను ( 9వ వార్డు, కాంగ్రెస్ ), మట్టా దేవజ్యోతి (10వ వార్డు,కాంగ్రెస్ ) జాన్ మహమ్మద్ మీర్జా ( 11వ వార్డు బీఆర్ఎస్ ), జొన్నలగడ్డ లత (12వ వార్డు, టిఆర్ఎస్ ), ఉప్పు నాగమణి ( 13వ వార్డు, కాంగ్రెస్ ), కూసంపూడి మహేష్ ( 14వ వార్డు, బీఆర్ఎస్ ), దూదిపాల రాంబాబు (15వవార్డు, కాంగ్రెస్ ), జొన్నలగడ్డ శ్రీనివాసరావు (16వ వార్డు కాంగ్రెస్ ) కొత్తూరు తులసి( 17 వ వార్డు, బీఆర్ఎస్ ), పరస మానస (18వ వార్డు, కాంగ్రెస్), కర్నాటి విజయ్ కుమారి (19వ వార్డు, కాంగ్రెస్), బెల్లంకొండ రాము (20వార్డు, బీఆర్ఎస్ ), మందపాటి ప్రభాకర్ రెడ్డి (21వ వార్డు కాంగ్రెస్), మహమ్మద్ రెహనా బేగం (22వ వార్డు, కాంగ్రెస్), విరివాడ అపర్ణ (23వ వార్డు, కాంగ్రెస్) చొప్పున విజయం సాధించారు.

# కాంగ్రెస్ తుఫాన్

- రెండు చైర్మన్ పీఠాలు కైవసం
- ఇల్లందు అశ్వరావుపేటలో హస్తం హవా
- కొత్తగూడెం కార్పొరేషన్ లో 30 సీట్లకే పరిమితం
- ఊగిసలాటలో కొత్తగూడెం మేయర్ పీఠం
- ఇద్దరి మధ్య సయోధ్య కుదిరితే మేయర్ డిప్యూటీ మేయర్ పదవులు...

**భద్రాద్రి బ్యూరో, మహా:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ తుఫాన్ సృష్టించింది. ఎన్నికలు ముగిసిన అనంతరం శుక్రవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ విజయ దుందుభి మోగించారు. ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 24 వార్డులకు గాను 19 వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలుపొందగా బీఆర్ఎస్ పార్టీ మూడు వార్డులకు పరిమితమైంది. రెండు వార్డులు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. అశ్వరావుపేట మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను 17 వార్డులు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ రెండు బిజెపి ఒకటి ఇండిపెండెంట్ లు ఇద్దరు గెలిచారు. ఇల్లందు అశ్వరావుపేటలో కాంగ్రెస్కు అత్యధిక స్థానాలు రావడంతో రెండు మున్సిపాలిటీలు చైర్మన్ పదవులు కాంగ్రెస్ దక్కించుకుంది. ఇక కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉండగా సిపిఐ 22 కాంగ్రెస్ 22 స్థానాలను దక్కించుకుంది. బీఆర్ఎస్ 8 స్థానాలలో నిలిచింది. సిపిఎం బిజెపి ఒక్కొక్క స్థానం దక్కించుకుంది. ఆరుగురు ఇండిపెండెంట్ లు గెలిచారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ భరితంగా వెలుపడ్డాయి. దీంతో మేయర్ పీఠం ఊగిసలాటలో పడింది. ఉత్కంఠ భరిత మున్సిపల్ ఎన్నికల




ఫలితాల్లో చెరిసంబంధంగా 20 సీట్లు సాధించిన కాంగ్రెస్ సిపిఐ మధ్య పొత్తు కుదిరితే మేయర్ పీఠం సిపిఐకి దక్కనుందా..? లేదా కాంగ్రెస్కు దక్కనున్నదా..? అనే దానిపై చర్చ నడుస్తుంది. ఏదియమైనప్పటికీ ఈ రెండు పార్టీల మధ్యనే మేయర్ డిప్యూటీ మేయర్ పదవులు అలంకరించబోతారని ప్రచారం ముమ్మరంగా జరుగుతుంది.

# హస్తం ప్రభంజనం



**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. మున్సిపాలిటీలన్నింటిలో స్పష్టమైన ఆధిక్యంతో సత్తాచాటింది. అశ్వారావుపేట, ఇల్లెందు, కల్లూరు, మధిర, సత్తుపల్లి, వైరా, ఎదులాపురం మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. అశ్వారావుపేటలో 22 వార్డులకుగానూ కాంగ్రెస్-17, బీఆర్ఎస్ -2, బీజేపీ ఒకటి, ఇతరులు రెండు వార్డుల్లో గెలిచారు.

**మధిరలో 18 వార్డులు గెలిచిన హస్తం :** ఇల్లెందులో 24 వార్డులకు గానూ కాంగ్రెస్ 19, బీఆర్?ఎస్?-3, ఇతరులు-3 చొప్పున విజయం సాధించారు. కల్లూరులోని 20 వార్డులలో కాంగ్రెస్ 12 వార్డులను ఒడిసిపట్టింది. బీఆర్?ఎస్? - 6, బీజేపీ - ఒక స్థానంలో, ఇతరులు ఒకటి గెలుచుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరలోనూ కాంగ్రెస్ పట్టు నిలుపుకుంది. 22 వార్డులలో కాంగ్రెస్ 18, బీఆర్?ఎస్ ఒకటి, ఇతరులు మూడు చొప్పున గెలుచుకున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా, మధిర, ఏదులాపురం, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల్లోని 117 వార్డులకు గానూ 83 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకుంది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపాలిటీల్లోని 46 వార్డులకు 36 వార్డుల్లో కాంగ్రెస్? జెండా ఎగురవేసింది. అభ్యర్థుల గెలుపుతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. కాంగ్రెస్ కార్యకర్తలు కౌంటింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. గెలుపొందిన అభ్యర్థులతో విజయోత్సవ ర్యాలీలు చేపట్టారు.

**కొత్తగూడెం కార్పొరేషన్‌లో హంగ్ :** మరోవైపు కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఎన్నికలు రసవత్తంగా జరిగాయి. 60 డివిజన్లకు సీపీఐ-24, కాంగ్రెస్- 20, బీఆర్?ఎస్ - 9?, సీపీఎం- 1, బీజేపీ -1, స్వతంత్రులు ఐదుచోట్ల విజయం సాధించారు. దీంతో కొత్తగూడెం నగరపాలికలో హంగ్? ఏర్పండింది. మేయర్ పీఠం దక్కించుకునేందుకు 31 మంది కార్పొరేటర్లు కావల్సి ఉండగా సీపీఐకి మద్దతు ఇవ్వనున్నట్లు బీఆర్?ఎస్? పార్టీ వర్కింగ్? ప్రెసిడెంట్ కేటీఆర్? ప్రకటించారు. దీంతో మేయర్? పదవి సీపీఐ ఖాతాలో చేరనుంది.



## మల్లెల స్వప్నకుమారి అఖండ విజయం

### సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

### స్వప్న కుమారి ఇంటి వద్ద సందడే సందడి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 37వ డివిజన్ నుండి బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసిన మల్లెల స్వప్న కుమారి 176 మెజారిటీతో అఖండ విజయం సాధించింది. మల్లెల స్వప్న కుమారికి 544 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి సుజాతకి 368 ఓట్లు, సిపిఐ అభ్యర్థిని కమలకి 235 వచ్చి మూడవ స్థానంలో నిలిచారు. ఈ డివిజన్ నుండి విజయం సాధించిన మల్లెల స్వప్న కుమారి అభిమానులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. దీంతో ఆమె ఇంటి వద్ద సందడి వాతావరణం నెలకొంది. అవకాశమిచ్చిన గెలిపించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని మల్లెల స్వప్న కుమారి స్పష్టం చేశారు.

## రైటర్ బస్తీ విజేత జల్లి శ్రీలక్ష్మి



**భద్రాద్రి బ్యూరో, మహా:** కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన జల్లి శ్రీలక్ష్మి విజేతగా నిలిచింది. శుక్రవారం ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా రైటర్ బస్తి గొల్లగూడెం ఏరియాకి చెందిన జల్లి శ్రీలక్ష్మి 535 ఓట్ల మెజారిటీతో విజయ డంక మోగించింది. ఆమె గెలుపుతో రైటర్ బస్తి ఏరియాలో కాంగ్రెస్ అభిమాను లు విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. తన గెలుపు కృషి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా జల్లి శ్రీలక్ష్మి పేర్కొన్నారు.

## కామ్రేడ్ మడవి హిడ్మా,రాజే దశదినకర్మలో పాల్గొన్న తాటి

**చర్ల మహా:** ఛత్తీస్‌గఢ్ రాష్టంలో పువ్వర్తి గ్రామంలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మడవి హిడ్మా,రాజే ల దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి హిడ్మా మాతృమూర్తి కీ నిత్య అవసర సరుకులు,దుస్తులు అందచేసిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు గారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హైకోర్ట్ అడ్వైకేట్ పెనుబల్లి రమేష్ గారు, సాగి నాని బాబు గారు.పోతుగంటి క్రాంతి గారు, ఊకె రవి గారు, తదితరులు పాల్గొన్నారు....



FOLLOW: @ANNTELUGU
14-2-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# సీపీఐకే మేయర్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలుపడ్డాయి. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొత్తగూడెంపై తన పట్టును వ్యూహాత్మకంగా చాటారు. దూకుడుకు పోయిన కాంగ్రెస్ నేతలకు తనదైన ట్రీట్ మెంట్ ఇచ్చారు. ఈ ఫలితాలలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ సముజ్జీలుగా నిలిచాయి. కాంగ్రెస్ కు 22 సీటు రాగా సిపిఎం పొత్తుతో ఒక సీటు వచ్చింది. దీంతో కాంగ్రెస్ 23 సీట్లు వచ్చాయి. సిపిఐకు 22 సీట్లు దక్కించుకుంది. బీఆర్ఎస్ 8, సిపిఎం 1, బిజెపి 1, ఇండిపెండెంట్ ఆరుగురు గెలిచారు. కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు 22 గెలవడం జరిగింది. కాంగ్రెస్ సైతం అదే సంఖ్యలో సీట్లు దక్కించుకుంది. కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ను కల్పి కార్పొరేషన్ ఏర్పాటు చేయగా 60 డివిజన్లుగా విభజించారు. సిపిఐ కాంగ్రెస్ పొత్తు ఉంటుందని మొదట్లో ప్రచారం జరిగింది. ఎన్నికల సమయం దగ్గర పడడంతో ఈ రెండు పార్టీలకు పొత్తు పొడవలేదు. దీంతో కాంగ్రెస్ సిపిఐ సింగిల్ గానే ఎన్నికల్లో పోటీ చేసింది. సిపిఐ పార్టీ అభ్యర్థుల తరఫున సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు ప్రచార నిర్వహించారు. వీరి ప్రచారం మూలంగా సిపిఐ 22 స్థానాలు గెలుచుకోవడం పట్ల పార్టీల్లో అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ నుండి 22 మంది అభ్యర్థులు గెలిచారు. వీరి విజయ కోసం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తీవ్రస్థాయిలో కృషి చేశారు.



## కూనంనేనికి సీఎం రేవంత్ ఫోన్

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఐ పార్టీల అభ్యర్థులు చెరి సమానంగా సీట్లు గెలవడంతో మేయర్ పీఠంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్కు దక్కుతుందా..? సిపిఐ కి దక్కుతుందా..? అనే దానిపై చర్చ మొదలైంది. సీపీఐకి బేషరతుగా మద్దతునిస్తామని బీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి, మేయర్ పదవి సీపీఐకి ఇచ్చేందుకు, డిప్యూటీ మేయర్ పదవి కాంగ్రెస్ తీసుకునేందుకు సూత్రప్రాయ అంగీకారాన్ని తెలిపినట్లు తెలుస్తోంది.